# పౌలు మరియు బర్నబాలు విభిన్న సంస్కృతుల ప్రజల మధ్య పనిచేసారు

## ఇతర సంస్కృతుల ప్రజల మధ్య సహవాసాలు స్థాపించడానికి దేవుడు కొంతమంది సేవకులను పంపిస్తాడు.

పిల్లలకు బోధించేవారు T4b చదవాలి.

**1. భిన్న సంస్కృతుల ప్రజల మధ్య పనిచేయడానికి సేవకులను పంపించేందుకై మీ హృదయాన్ని ప్రార్థనతోనూ, దేవుని వాక్యంతోనూ సిద్ధపర్చుకొండి.**

**ప్రార్థన :** "ప్రభువా మా సహవాసాలకు నీవు అపొస్తలుల నిచ్చావు. ఇతర సంస్కృతులకు చెందిన ప్రజలను ప్రేమించడానికి మరియు వారి మధ్య నీ పక్షాన పనిచేయడానికి మాకు నేర్పించండి."

**నేపథ్యం :** బైబిల్‌లో యూదులు కాని వారందరు అన్యజనులని పిలువబడ్డారు. ప్రపంచంలోని అన్యజనులందరూ యేసును గూర్చిన సువార్తను వింటారని పాత మరియు క్రొత్త నిబంధనలు వాగ్దానం చేశాయి.

మనం ఇతరుల సంస్కృతిని అర్థం చేసుకోనట్టయితే ఏం జరుగుతుందో **అ॥కా॥ 14:8-14**లో చూడండి.



*(పౌలు మరియు బర్నబాలను దేవతలుగా ఎంచిన లైకోనియా ప్రజలు వారికి బలి అర్పణలను ఇవ్వడానికి ప్రయత్నించారు)*

- దేవుని శక్తిని చూపించడానికి పౌలు మరియు బర్నబాలు ఏం చేశారు? *(14:8-10 వచనాలు చూడండి)*
- కుటుంబాన్ని ఎవరు బాగుచేశారని లైకోనియా వారు భావించారు? *(11-12 వచనం చూడండి)*
- పౌలు, బర్నబాలకు ఏం చేయాలని ప్రజలు భావించారు? *(13 వచనం చూడండి)*
- వారికి పౌలు బర్నబాలు ఏం వివరించవల్సి వచ్చింది? *(14-15 వచనాలు చూడండి)*

**ఆదికాండం 12-14**లో అన్ని జాతుల, అన్ని తెగల, అన్ని సంస్కృతుల వారి కొరకు దేవుని యొక్క మారని ఉద్దేశమేమిటో చూడండి. ప్రతి ప్రశ్నకు జవాబు సూచించబడింది.

- దేవుడు అబ్రాహామును ఎక్కడికి వెళ్ళమన్నాడు? *(1వ వచనం)*
- అక్కడ అబ్రాహాము ఏమవుతాడని చెప్పాడు? *(2వ వచనం)*
- అబ్రాహామును బట్టి ఎవరు ఆశీర్వదించబడతారు? *(3వ వచనం)*
- దేవుని వాగ్దానం నెరవేరడానికి అబ్రాహాము ఏం చేశాడు? *(4వ వచనం)*

అబ్రాహాముకు చేయబడిన వాగ్దానం ఎలా నెరవేరిందో **గలతీ 3:8–14**లో చూడండి.

- వేరువేరు జాతుల వేరువేరు సంస్కృతుల ప్రజలకు దేవుడేం చేయాలనుకొన్నాడు? *(3:8 వచనం)*
- దేవునిచేత ఆశీర్వదించబడడానికి అన్యజనులు ఏం చేయాలి? *(9వ వచనం)*
- అన్యజనులు యూదా ఆచారాలను పాటించకుండానే రక్షించబడడానికి క్రీస్తు ఏం చేశాడు? *(13వ వచనం)*
- అబ్రాహాముకు వాగ్దానం చేయబడిన ఆశీర్వాదంలో ఏ అంశాన్ని ఈనాడు అన్ని దేశాలలోని విశ్వాసులు తమ విశ్వాసం ద్వార పొందగలరు? *(14వ వచనం)*

భిన్న సంస్కృతికి చెందిన ప్రజలతో పనిచేసే వారి దృక్పథం ఎలా ఉండాలో **అ॥కా॥10:11–28**లో చూడండి.

- దేవుడిచ్చిన దర్శనం ద్వారా పేతురేమి విన్నాడు? *(10:11–16 వచనాలు చూడండి)*
- భిన్న సంస్కృతికి చెందిన వారితో పనిచేసే అవకాశం వచ్చినప్పుడు మనమెలా స్పందించాలని పరిశుద్ధాత్ముడు కోరుతున్నాడు? *(18–23 వచనం)*
- మనం వేరే సంస్కృతికి చెందిన వారితో పనిచేసేటప్పుడు మనలను గూర్చి మనం ఎటువంటి అభిప్రాయం కలిగి ఉండాలి? *(24–27 వచనాలు)*
- మన సంస్కృతిని ద్వేషించే ప్రజలపట్ల దృక్పథం ఎలా ఉండాలి? *(28వ వచనం)*

సంస్కృతి సంప్రదాయాల మధ్య విభేదాలను పరిష్కరించడానికి అనేక సంఘాలు ఎలా కలిసి పనిచేసాయో **అ॥కా॥15:1–31**లో చూడండి.

**2. మీ తోటి పనివారితో కలిసి రాబోయే వారం కొరకు కార్యక్రమాలను రూపొందించుకోండి.**

మీ నగరంలో మరియు మీ ప్రాంతంలో జీవించే వివిధ సంస్కృతుల ప్రజలను **గుర్తించండి.**

క్రైస్తవ సహవాసాలు మరియు సువార్త దళాలచేత ఎక్కువగా నిర్లక్ష్యం చేయబడిన జాతులు లేదా తెగలు ఏవో **చర్చించండి.**

ఆ వివిధ సంస్కృతులకు చెందిన ప్రజలను గూర్చిన ప్రాముఖ్యమైన సమాచారాన్ని **సేకరించండి.**

- ఆ తెగవారు ఎంత మందున్నారు?
- వారిలో ఎంత మంది క్రైస్తవులున్నారు?
- వారిలో ఎన్ని క్రైస్తవ సహవాసాలు లేదా బైబిల్ స్టడీ గ్రూపులు ఇది వరకే ఉన్నాయి?
- మీరు కాక ఇంకా ఏ ఇతర సహవాసాల వారు లేదా సంస్థలవారు మీ సహకారంతో అక్కడ పనిచేయగలరు?
- వారి సంస్కృతి సంప్రదాయాలకు మీ సంస్కృతికి ఏం పోలికలున్నాయి? ఏం భేదాలున్నాయి?

**చర్చించండి, ప్రణాళిక రూపొందించుకొండి :**

- మీ సహవాసంలోని ఏ సభ్యులు నిర్లక్ష్యం చేయబడిన జనాంగాల మధ్య పనిచేయడానికి పంపబడవచ్చు? (మీ సహవాసంలో ఎవరికి ఇతర సంస్కృతికి  చెందిన, ప్రజల మధ్య పనిచేసే సామర్థ్యం ఉంది?)
- వారికి ఆ పనిలో ఎవరు శిక్షణనిస్తారు?
- వారికి ఆపనిలో ఆర్థిక సహాయం ఎవరిస్తారు? వారు తమను తాము పోషించుకొంటూ పౌలువలె సేవచేయగలరా? పౌలు గుడారాలు కుట్టి జీవనాధారం సంపాదించాడు *(అ॥కా॥ 18:1–3 వచనాలు)?*
- మీ సహవాసం వారిని ఎప్పుడు పంపించగలుగుతుంది?
- వారికి తగిన శిక్షణనిచ్చే ఏర్పాటు చేయండి మరియు పౌలు–తిమోతి అధ్యయనాలను అందించండి.

**3. మీ జతపని వారితో కలిసి ఆరాధనా సమయానికి కార్యక్రమాన్ని రూపొందించుకొండి.**

ప్రస్తుతావసరాలకు మరియు అందుబాటులో ఉన్న సమయానికి తగిన కార్యక్రమాలను క్రింది వాటి నుండి **ఎన్నుకొండి.**

ఈ పాఠ్యం మొదటి భాగంలో చదివిన దానిని తిరిగి **చెప్పండి** లేదా నాటికగా ప్రదర్శించండి. దానిలోని ప్రశ్నలను తిరిగి అడగండి.

- లుస్త్రలో పౌలు బర్నబాలు పనిచేసినప్పుడు ఏం జరిగింది? *(అ॥కా॥ 14:8–14 వచనాలు)*
- అన్ని దేశాలు, అన్ని జనాంగాలను గూర్చి దేవుడు అబ్రాహాముకేమి వాగ్దానం చేశాడు? *(అ॥కా॥ 12:1–4)*
- ఈ వాగ్దానాన్ని బట్టి మనం పరిశుద్ధాత్మను ఏ విధంగా పొందగలం? *(గలతీ 3:8–14)*
- యూదులు అసహ్యించుకొనే జనాంగంపట్ల పేతురు యొక్క దృక్పథాన్ని దేవుడు ఎలా మార్చాడు? *(అ॥కా॥10:11–28)*

అన్యజనులు రక్షించబడాలంటే యూదా కట్టడలను ఆచారాలను ఆచరించాలని యూదా క్రైస్తవులు ఎందుకు భావించేవారు? ఈ సమస్యను వారు ఎలా పరిష్కరించారు? అ॥కా॥15 వ అధ్యాయము చూడండి.

- వివిధ సహవాసాలకు చెందిన పెద్దలు మరియు అపొస్తలులను కలిసి చర్చించి వ్యతిరేకతలను రూపుమాపే ప్రయత్నం చేశారు.
- కొర్నేలీ అతని కుటుంబం మరియు స్నేహితులు యూదా ఆచారాలను స్వీకరించకుండానే పరిశుద్ధాత్మను పొందిన విషయాన్ని పేతురు చెప్పాడు. *(15:8–9)*
- దేవుడు అన్యజనులలో ఎటువంటి అద్భుతాలు చేశాడో పౌలు మరియు బర్నబాలు చెప్పారు. *(12 వచనం)*
- క్రైస్తవులు కావడానికి అన్యజనులు తమ ఆచార వ్యవహారాలను మార్చుకోనవసరంలేదని యాకోబు చెప్పాడు. *(19 వచనం)*

ఇతర సంస్కృతికి చెందిన వారి మధ్య పనిచేసే వారెవరైనా అక్కడ దేవుడు చేస్తున్న కార్యాలను వివరించాలి.

**పిల్లలు** తాము సిద్ధపర్చుకొన్న వాటిని ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి యెషయా 53వ అధ్యాయం చదవండి.

విశ్వాసులు **చిన్న చిన్న గుంపులుగా** ఏర్పడి ఇంకా రక్షణపొందని ఇతర సంస్కృతికి చెందిన ప్రజలను గూర్చి విజ్ఞాపన చేయాలి మరియు వారి వద్దకు సువార్తను తీసుకొని వెళ్ళే సేవకుల కొరకు ప్రార్థించాలి.

ప్రకటన 7:9 **కంఠస్థం చేయండి.**

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net